క్లుప్తంగా

ట్రాక్టర్ నుంచి పడి మహిళకు తీవ్ర గాయాలు


అపస్మారక స్థితిలో ఉన్న మహిళా కూలీ గునమ్మ

చిల్లకూరు : మండలంలోని కడివేడు సమీపంలో శుక్రవారం ట్రాక్టర్ నుంచి పడి మహిళా కూలీ తీవ్రంగా గాయపడింది. స్థానికుల కథనం మేరకు.. కోట మండలం వెంకన్నపాళెంకు చెందిన మహిళా కూలీలు అక్కడి ఇటుక బట్టీల్లో పనులు చేస్తున్నారు. ఈ క్రమంలో ఐదుగురు మహిళలు ఇటుకలను లోడ్ చేసుకుని చిల్లకూరు మండలం పున్నపువారిపాళెం సమీపంలో ఉన్న పరిశ్రమకు తీసుకుని ట్రాక్టర్‌లో బయలుదేరారు. కడివేడు నుంచి బూదనం వెళ్లే రోడ్డులో ట్రాక్టర్ కుదుపులకు గురైంది. పైన ఉన్న మహిళా కూలీ గునమ్మ కింద పడింది. తీవ్రంగా గాయపడిన ఆమెను సహచర కూలీలు 108 ద్వారా గూడూరు ఏరియా ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం నెల్లూరు తీసుకెళ్లారు. దీనిపై తమకు ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

పోస్టల్ బ్యాలెట్‌కు 280 మంది దరఖాస్తులు


పోస్టల్ బ్యాలెట్ కోసం వచ్చిన అంగన్‌వాడీ కార్యకర్తలు

చిల్లకూరు : ఎన్నికల విధులకు నియమితులైన 280 మంది ఐసీడీఎస్ సిబ్బంది శుక్రవారం పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు చేసుకోవడానికి శుక్రవారం చివరి తేదీ కావడంతో అంగన్‌వాడీ కార్యకర్తలు తహసీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. తమకు కేటాయించిన ఎన్నికల విధుల ఉత్తర్వులను పొందుపరిచి దరఖాస్తుల కోసం పోటీ పడ్డారు. సీడీపీవో మహబూబీ మాట్లాడుతూ ఐసీడీసీఎస్ గూడూరు రూరల్ ప్రాజెక్టులో పనిచేసే 280 మందిని ఎన్నికల విధులకు నియమించినట్టు తెలిపారు. వారంతా పోస్టల్ బ్యాలెట్ వేసేందుకు అవసరమైన దరఖాస్తులు చేసుకునేందుకు రెవెన్యూ కార్యాలయానికి వెళ్లారని తెలిపారు. దరఖాస్తులను గూడూరులోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో అందించనున్నట్టు తెలిపారు.

30న మండల సర్వసభ్య సమావేశం

దక్కిలి: ఈనెల 30వ తేదీన ఎంపీపీ గోను రాజశేఖర్ అధ్యక్షతన మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్టు ఎంపీడీవో లీలామాధవి తెలిపారు. ఎన్నికల నిబంధనల మేరకు సమావేశం నిర్వహిస్తామన్నారు. వ్యవసాయ, వైద్య ఆరోగ్యశాఖలతోపాటు ఉపాధి హామీ పనులపై సమీక్షించనున్నట్టు పేర్కొన్నారు. మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, అన్ని శాఖల అధికారులు తప్పకుండా హాజరుకావాలని కోరారు.

లారీ ఢీకొని మహిళ దుర్మరణం


పెంచలమ్మ (ఫైల్)

మనుబోలు(నెల్లూరు జిల్లా): మనుబోలు బైపాస్ రోడ్డులోని యాచవరం క్రాస్‌రోడ్డు వద్ద శుక్రవారం రాత్రి బైక్‌ను లారీ ఢీకొనడంతో తల్లి దుర్మరణం చెందగా కొడుకు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. పోలీసుల కథనం మేరకు.. మనుబోలు అరుంధతివాడకు చెందిన గంధం పెంచలమ్మ (38) బేల్దారి పనులు చేస్తోంది. చిల్లకూరు మండలం ముత్యాలపాడులోని పుట్టింటికి కొడుకు ఈశ్వర్‌తో కలిసి బైక్‌పై బయలుదేరింది. మనుబోలు బైపాస్‌లోని యాచవరం క్రాస్‌రోడ్డు సమీపంలో నెల్లూరు నుంచి చెన్నైకి వెళ్తున్న లారీ ఢీకొంది. పెంచలమ్మ తల లారీ చక్రాల కింద నలిగి అక్కడికక్కడే దుర్మరణం చెందింది. ఈశ్వర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఆమె మృతదేహాన్ని గూడూరు ప్రభుత్వాస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కూలీలకు పెరిగిన వేతనం


పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో

నాయుడుపేట: ఉపాధి కూలీలు పని దినాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ప్రేమ్‌రాజ్‌కుమార్ తెలిపారు. ఆయన శుక్రవారం స్థానిక గ్రామ పంచాయతీలో ఉపాధి పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ కూలీలకు ప్రభుత్వం రోజుకు రూ.300 కూలీ ఇచ్చేలా చర్యలు తీసుకుందని వివరించారు. మండలంలోని 19 పంచాయతీల్లో 4920 మందికి జాబ్‌కార్డులు ఉన్నాయని తెలిపారు. 34 పనుల్లో 2009 మంది కూలీలు పని చేస్తున్నారన్నారు. ఏప్రిల్ 1 నుంచి రూ.300 వేతనం ఇస్తున్నట్లు వెల్లడించారు. ఉదయం 5.30 గంటల నుంచి 9.30 గంటల వరకు మాత్రమే పని చేయాలన్నారు. పని ప్రదేశం వద్ద మంచి నీరు, ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచాలన్నారు.

‘వల’చిన సంక్షేమం

చేపల వేటే వారి జీవనాధారం. వలలో చేపలు పడితే గాని పూటగడవని పరిస్థితి. సముద్రంలోకి వెళ్లిన వారు ఎప్పుడు వస్తారో తెలియని అయోమయం. తరతరాలుగా సముద్రాన్ని నమ్ముకుని జీవనం సాగించే మత్స్యకారుల గురించి గత ప్రభుత్వాలు పట్టించుకోలేదు. ఓటు బ్యాంకుగానే చూశారు. దీంతో వారి జీవితాలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న విధంగా ఉంది. ఈ ఐదేళ్ల పాలన సాగించిన ప్రభుత్వం వారి సంక్షేమానికి పెద్ద పీట వేసింది. వేట నిషేధ సమయంలో రూ.10 వేల ఆర్థిక సాయం అందించింది. వేట సామగ్రిపై రాయితీలు ఇచ్చింది. సబ్సిడీపై డీజిల్ ఇచ్చింది. వారి జీవన ప్రమాణం మెరుగుపడేలా పలు చర్యలు తీసుకుంది.
– వాకాడు

- మత్స్యకారుల సంక్షేమానికి పెద్ద పీట
- వేట నిషేధిత సమయంలో రూ.10 వేల సాయం
- గంగ పుత్రులకు అండగా నిలిచిన ప్రభుత్వం


మత్స్యసంపదతో మత్స్యకారుడు(ఫైల్)


మత్స్యసంపదను విక్రయిస్తున్న మత్స్యకారులు(ఫైల్)

గూడూరు నియోజకవర్గంలోని వాకాడు, కోట, చిల్లకూరు మండలాల్లో 58 కిలోమీటర్ల మేర సముద్ర తీరం ఉంది. 32 మత్స్యకార గ్రామాలు ఉన్నాయి. దాదాపు 22,556 మందికి పైగా మత్స్యకారులు ఉన్నారు. సముద్రంలో వేటకు వెళ్లే వారు 8 వేల మంది. 822 బోట్లు, 21 ఫిష్ లాండ్స్ ఉన్నాయి. వీరు తరతరాలుగా చేపల వేటను జీవనాధారంగా చేసుకుని జీవనం సాగిస్తున్నారు. గత ప్రభుత్వాలు వారి సంక్షేమానికి ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు, చేపల వేట నిషేధ సమయంలో నానా అగచాట్లు పడాల్సి వచ్చేది. గతంలో వేట విరామం సాయాన్ని రిలీఫ్ కం సేవింగ్స్ స్కీం పేరుతో రూ.1800 ఇచ్చేవారు. 2014లో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఆ ఏడాది పథకాన్ని ఎగ్గొట్టింది. 2015, 2016లో కుటుంబానికి రూ.2 వేలు మాత్రమే సాయం అందించింది. ఆ తరువాత ఎన్నికల చివరిలో రూ.4 వేలకు పెంచి కొంతమందికి మాత్రమే ఇచ్చి సరిపెట్టుకుంది. 2019లో వచ్చిన ప్రభుత్వం మత్స్యకారులకు బాసటగా నిలిచింది. వారికి బోట్ల కొనుగోలు, డీజిల్‌పై రాయితీలు అందజేసింది. వేట విరామ సమయంలో సాయాన్ని రూ.10 వేలు చేసింది. మత్స్యకార ప్రమాద బీమాను రూ.10 లక్షలకు పెంచింది. డీజిల్‌పై సబ్సిడీని రూ.9లు ఇచ్చింది. 50 ఏళ్ల నిండిన మత్స్యకారులకు ప్రభుత్వ పింఛను మంజూరు చేసింది. తద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయి.

మత్స్యకారుల జనాభా	వేటకు వెళ్లేవారు	మత్స్యకారులకు అందించిన సాయం	డీజిల్‌పై సబ్సిడీపై	ఇతర సాయం
22,556	3175	రూ.11,37,30,000	రూ.23,65,200	రూ.2.88 కోట్లు

గత ప్రభుత్వ హయాంలో తిప్పలు పడ్డాం



గత ప్రభుత్వం మత్స్యకారులను ఓటు బ్యాంకుగానే చూసింది. సాయం చేసిన పాపానపోలేదు. ఎన్నికల్లో మత్స్యకారులను మభ్య పెట్టి ఓట్లు వేయించుకున్నారు. ఏనాడూ తగిన ప్రాధాన్యత, గుర్తింపు ఇవ్వలేదు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మత్స్యకారుల స్థితిగతులను మార్చేసింది. మత్స్యకారుల సంక్షేమానికి పెద్దపీట వేసింది. ప్రతి ఏటా రూ.10 వేలు సాయం అందిస్తోంది.
– మాహేంద్ర మత్స్యకారుడు, దుగ్గరాజపట్నం

ఈ ప్రభుత్వంలో మా బతుకులు మారాయి



వేటతప్ప మరేమీ తెలియని మాకు ఈ ప్రభుత్వం అండగా నిలిచింది. గడిచిన నాలుగేళ్లలో నాకు రూ.40 వేలు సాయం అందింది. అలాగే మేము వేటకు వినియోగించే బోట్లకు డీజిల్‌పై సబ్సిడీ కింద గతంలో రూ.3 ఉంటే దాన్ని ఈ ప్రభుత్వం రూ.9లకు పెంచింది. మాకు అన్ని పథకాలు అందేలా చర్యలు తీసుకుంది. ప్రమాద బీమాను కూడా పెంచి ఆదుకుంది.
– మునస్వామి మత్స్యకారుడు, ఓడపాళెం

మా జీవితాల్లో మార్పులు వచ్చాయి



గత ప్రభుత్వంకంటే ఈ ప్రభుత్వంలో మా జీవనశైలి సమూలంగా మారింది. గతంలో ప్రకృతి వైపరీత్యాల వల్ల వేట నష్టాల్లో సాగడమే కాకుండా వచ్చే కొద్దిపాటి మత్స్య సంపదను అమ్ముకోవడానికి తిప్పలు పడ్డాం. ఈ ప్రభుత్వం పలు రాయితీలు ఇచ్చింది. వేటలో ఖర్చులు బాగా తగ్గాయి. మత్స్య సంపదను విక్రయించినాక పెట్టుబడి పోను ఆదాయం కళ్లజూస్తున్నాము.
– కొండూరు సోమయ్య, తూపిలిపాళెం

ఎన్నికల నియమాలు పాటించాలి


వీఆర్వోలతో సమీక్షిస్తున్న తహసీల్దార్ లక్ష్మీదేవి

చిల్లకూరు : ఎన్నికల నియమాలను తప్పనిసరిగా పాటించాలని తహసీల్దార్ లక్ష్మీదేవి ఆదేశించారు. ఆమె శుక్రవారం రెవెన్యూ సిబ్బందితో సమీక్షించారు. ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమాలకు లోబడి పనిచేయాలన్నారు. అతిక్రమించిన వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాలలో ప్రచారం చేసే సమయంలో నగదు, మద్యం పంపిణీ జరుగుతుంటే ఎన్నికల ప్రత్యేక అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. రెవెన్యూ సమస్యలకు సంబంధించి ఎన్నికలు పూర్తయ్యే వరకు మ్యుటేషన్ కట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రెండు ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన చెక్ పోస్టుల విధుల్లో పాల్గొనాలని సూచించారు.

11 మంది వలంటీర్ల రాజీనామా

కోట: మండలంలోని కొక్కుపాడు పంచాయతీకి చెందిన 11 మంది వలంటీర్లు శుక్రవారం రాజీనామా చేశారు. తమ రాజీనామా పత్రాలను ఎంపీడీవో శంకరయ్యకు అందజేశారు. వారు మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీల నాయకులు చంద్రబాబునాయుడు, పవన్‌కల్యాణ్ తమపై లేనిపోని ఆరోపణలు చేయడంతో మనస్తాపం చెంది రాజీనామా చేసినట్టు తెలిపారు. ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ తరఫున ప్రచారం చేస్తామని పేర్కొన్నారు.

జగనన్నను సీఎంను చేసేందుకు ప్రజలు సిద్ధం

- నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి
- సైదాదుపల్లిలో ఎన్నికల ప్రచారం


మాట్లాడుతున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

రాపూరు: వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆయన శుక్రవారం బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, మస్తాన్‌యాదవ్, కొడవలూరు ధనుంజయరెడ్డితో కలిసి సైదాదుపల్లిలో ప్రచారం చేశారు. ఆయనకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజల సంక్షేమం కోసం పరితపించే నాయకుడు జగనన్న అని అన్నారు. కరోనా విపత్తు కాలంలో ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకున్నారని గుర్తు చేశారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమ పథకాలను ఆపకుండా పేదలను ఆదుకున్నారని వివరించారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబునాయుడు తన పేరు చెప్పుకునేలా ఒక్క మంచి పని అయినా చేశారా అని ప్రశ్నించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి మోసం చేసిన వ్యక్తి బాబు అని దుయ్యబట్టారు. గత ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఎమ్మెల్యేగా గెలిచిన ఆనం రామనారాయణరెడ్డి కమీషన్లకు కక్కుర్తిపడి అభివృద్ధి పనులను అడ్డుకున్నారని ఆరోపించారు. తాను సమన్వయ కర్తగా నియమితులయ్యాక అనేక పనులు చేయించినట్టు గుర్తు చేశారు. ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని కోరారు. సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదివారం వెంకటగిరికి వస్తున్నారని, ఆయనకు ఘన స్వాగతం పలకాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పాపకన్ను మధుసూదన్‌రెడ్డి, పార్టీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి బత్తిన పట్టాభిరామిరెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నెల్లూరు రవీంద్రారెడ్డి, మండల కన్వీనర్ పాపకన్ను దయాకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ దందోలు లక్ష్మీనారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ పెంచలరెడ్డి, తిరుపతి పార్లమెంట్ మైనార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఖాదర్‌బాషా, బత్తిన వెంకటకృష్ణారెడ్డి, హరికృష్ణారెడ్డి, బొమ్మిరెడ్డి రమణారెడ్డి, చిలక లక్ష్మీనరసారెడ్డి, సంజీవరెడ్డి, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

గూడూరు అసెంబ్లీ బరిలో 15 మంది

- ఆరు దరఖాస్తులు తిరస్కరణ


అభ్యర్థులతో మాట్లాడుతున్న ఎన్నికల అబ్జర్వర్, రిటర్నింగ్ అధికారులు

గూడూరు రూరల్ : సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైనప్పటి నుంచి గూడూరు నియోజకవర్గంలో వేడినెలకొంది. ఆయా పార్టీల టికెట్లు, బీ ఫారాలు ఎవరికి అన్న విషయంపై ఉత్కంఠ నెలకొంది. ఎట్టకేలకు ఈ నెల 18 నుంచి 25 వరకు నామినేషన్ల ప్రక్రియ పూర్తయింది. ఈ క్రమంలో ఎన్నికల అబ్జర్వర్ కరిగౌడ్, రిటర్నింగ్ అధికారి కిరణ్‌కుమార్ శుక్రవారం నామినేషన్ల పరిశీలన కార్యక్రమం చేపట్టారు. పలు కారణాలతో ఆరు నామినేషన్లను తిరస్కరించారు. వాటిలో ముఖ్యంగా తక్కువ వయసు కారణంగా రెండు దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయి. మిగిలిన నాలుగింటిలో ఫారం–ఏ, ఫారం– బీలు సమర్పించని కారణంగా అధికారులు తిరస్కరించారు. దరఖాస్తులు చేసుకున్న 21 మంది అభ్యర్థుల్లో ఆరుగురు తిరస్కరణకు గురి కాగా మిగిలిన 15 మంది బరిలో మిగిలారు. వారిలో ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులు వైఎస్సార్‌సీపీ నుంచి మేరిగ మురళీధర్, టీడీపీ నుంచి పాశం సునీల్‌కుమార్, బీజేపీ నుంచి ఉయ్యాల రామక్రిష్ణారావు, బీఎస్పీ నుంచి అన్నెం మల్లికార్జున పోటీలో ఉన్నారు. ఇతర పార్టీలకు చెందిన నలుగురు, స్వతంత్ర అభ్యర్థులు ఏడుగురు పోటీలో నిలిచినట్లు అధికారులు ప్రకటించారు. ఈ నెల 29వ తేదీ వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉందని తెలిపారు.

గిరిజన మహిళలకు అండగా ఉంటాం


గిరిజన మహిళలతో మాట్లాడుతున్న మేరిగ మురళీధర్

చిల్లకూరు : మండలంలోని గిరిజన కాలనీల్లోని మహిళలకు అండగా ఉండి, వారి సంక్షేమానికి కృషి చేస్తానని వైఎస్సార్‌సీపీ గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ తెలిపారు. ఆయన శుక్రవారం పెనుబోలు జానకిరామిరెడ్డి ఆధ్వర్యంలో కడివేడు పంచాయతీ రాజ్యలక్ష్మీ గిరిజన కాలనీలోని గిరిజనులతో మాట్లాడారు. గిరిజనులకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ద్వారా అనేక సంక్షేమ పథకాలు అందాయన్నారు. దీంతో వారి జీవన ప్రమాణాలు మెరుగుపడినట్టు పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ అండగా ఉంటామని తెలిపారు. ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో తొణుకుమాల ఎంపీటీసీ ఎల్లసిరి జానకిరామ్, కమ్మవారిపాళెం సర్పంచ్ చిట్టేటి నారాయణ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తపై దాడి


చికిత్స పొందుతున్న శంకరమ్మ

వెంకటగిరి రూరల్ : వెంకటగిరి పట్టణంలోని కాశీపేట కూడలి వద్ద శుక్రవారం అంగన్‌వాడీ కార్యకర్తపై వ్యక్తి దాడి చేశాడు. స్థానికుల కథనం మేరకు.. బొగ్గులమిట్టకు చెందిన శంకరమ్మ చెలికంపాడు ఎస్సీ అంగన్‌వాడీ కేంద్రంలో కార్యకర్తగా పనిచేస్తున్నారు. ఆమెకు చెలికంపాడుకు చెందిన వెంకటయ్యతో గత ఏడాది గొడవ జరిగింది. ఈ క్రమంలో శంకరమ్మ శుక్రవారం విధుల్లో భాగంగా వెంకటగిరిలోని ఐసీడీఎస్ కార్యాలయం వద్దకు వచ్చింది. సాయంత్రం తిరిగి ఇంటికి వెళ్లేందుకు కాశీపేట సెంటర్ వద్ద ఉండగా అక్కడికి చేరు కున్న వెంకటయ్య ఆమెపై విచక్షణా రహితంగా దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన ఆమెను స్థానికులు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. శంకరమ్మపై జరిగిన దాడిని సీఐటీయూ అధ్యక్ష, కార్యదర్శులు ఎ.మంజుల, వడ్డిపల్లి చెంగయ్య ఖండించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వైభవంగా సీతారాముల ఊరేగింపు

ఏర్పేడు: శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాల్లో సీతారాముల ఊరేగింపు వైభవంగా జరిగింది. ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించి, చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. గ్రామాల్లో ఉభయ దాతల ఆధ్వర్యంలో విశేషాలంకరణతో 9 రోజులపాటు పూజలు నిర్వహించారు. చివరి రోజున సీతారాముల చిత్ర పటాలకు విశేషాలంకరణ చేసి ఊరేగించారు. ఆయా గ్రామాల్లో స్వామి, అమ్మవార్లకు పూజలు చేసి టెంకాయలు కొట్టి హారతి ఇచ్చారు.

వెంకటగిరిలో 11 నామినేషన్ల తిరస్కరణ


నామినేషన్ పత్రాలను పరిశీలిస్తున్న ఆర్వో ధ్యానచంద్ర

వెంకటగిరి రూరల్ : సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఎమ్మెల్యే అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లలో 11 నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. వెంకటగిరిలోని మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం ఆర్వో ధ్యానచంద్ర ఆధ్వర్యంలో నామినేషన్లను పరిశీలించారు. ఆర్వో ధ్యానచంద్ర మాట్లాడుతూ 18వ తేదీ నుంచి రాజకీయ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు 31 మంది నామినేషన్లు దాఖలు చేశారని తెలిపారు. వారిలో యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ (వైఎస్సార్ సీపీ) తరఫున దాఖలైన నేదురుమల్లి గౌతమ్‌రెడ్డి–2 సెట్లు, టీడీపీ తరఫున కురుగొండ్ల లక్ష్మీసాయిప్రియ–4 సెట్లు, స్వతంత్ర అభ్యర్థులు నలుగురు, సమాజ్‌వాది పార్టీ ఒక నామినేషన్‌ను తిరస్కరించినట్లు అధికారులు తెలియజేశారు. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కురుగొండ్ల రామకృష్ణ నామినేషన్ పత్రాలను ఆమోదించినట్లు పేర్కొన్నారు.

కనులపండువగా సీతారాముల కల్యాణం


సీతారాముల కల్యాణం చేస్తున్న వేద పండితులు

గూడూరు రూరల్ : గూడూరు రెండవ పట్టణం తిలక్ నగర్‌లోని సీతారామాంజనేయ స్వామి ఆలయంలో శుక్రవారం స్వామి వారి కల్యాణాన్ని చిట్టమూరు మండలం మల్లాంకు చెందిన గూడలి సుధీర్‌స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రీరామ నవమి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజులుగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. చివరి రోజు శుక్రవారం సీతారాముల కల్యాణం చేశారు. గూడూరుకు చెందిన ప్రముఖ శివ లలిత భరత నాట్య కళాక్షేత్రం శిక్షకురాలు పిండి మల్లిక, ఆమె శిష్యులు చేసిన భరత నాట్యం ఆకట్టుకుంది. అనంతరం ఆమెకు లక్కీ మొబైల్స్ అధినేత నవీన్ బహుమతి అందజేశారు. కళాకారులకు కటకం శంకర్ షీల్డ్‌లు అందించారు. కార్యక్రమంలో సింహపురి విద్యా సంస్థ వ్యవస్థాపకులు సాయిసురేష్, సీతారామాంజనేయ క్షేత్రం ధర్మకర్తలు శ్రీధర్‌నాయుడు, శరత్‌యాదవ్, వెంకట సుబ్బరాజు, క్రిష్ణయ్య, పద్మ, పూజారి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

జనమే జగనన్నకు స్టార్ క్యాంపెయినర్లు


ప్రచారం చేస్తున్న మేరిగ రేవంత్ చక్రవర్తి

గూడూరు రూరల్ : సీఎం జగనన్నకు ఎన్నికల్లో జనమే స్టార్ క్యాంపెయినర్లుగా పనిచేస్తున్నారని, ఎక్కడికి వెళ్లినా వారే సాదరంగా ఆహ్వానించి ప్రచారంలో స్వచ్ఛందంగా పాల్గొంటున్నారని వైఎస్సార్ సీపీ గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ తనయుడు డాక్టర్ మేరిగ రేవంత్ చక్రవర్తి తెలిపారు. ఆయన శుక్రవారం సీఈసీ సభ్యుడు ఎల్లసిరి గోపాల్‌రెడ్డితో కలిసి గూడూరు రెండవ పట్టణంలోని 32, 33 వార్డుల్లో ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ గతంలో తన తండ్రి మేరిగ మురళీధర్ గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రజలతో మమేకమయ్యారని తెలిపారు. సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకున్నారని తెలిపారు. రాష్ట్రంలో జగనన్న చేపడుతున్న సంక్షేమ పథకాలతో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉన్నారని వివరించారు. అందువల్ల వారే స్టార్ క్యాంపెయినర్లుగా ప్రచారంలో పాల్గొంటున్నారని తెలిపారు. ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి తిరుపతి ఎంపీ, గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థులు గురుమూర్తి, మేరిగ మురళీధర్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాసులు, జిల్లా అధికార ప్రతినిధి నాశిన నాగులు, అన్నం మురళీ, రాఘవరెడ్డి, వీరారెడ్డి, సుభాన్, అల్తాఫ్, అజీజ్‌ఖాన్, మండ్ల రాజేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నరసయ్య, శ్రీధర్‌రెడ్డి, రఫీ, సుప్రియ, పూర్ణచంద్ర, హర్ష తదితరులు పాల్గొన్నారు.

మంచి చేసిన ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి


తెలుగురాయపురంలో ప్రచారం చేస్తున్న నాయకులు

కలువాయి: వైఎస్సార్ సీపీ నాయకులు శుక్రవారం తెలుగురాయపురంలో ఇంటింటా ప్రచారం చేశారు. జెడ్పీటీసీ అనీల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేసిన మంచిన గుర్తించి తిరుపతి ఎంపీ, వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థులు గురుమూర్తి, నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరారు. పార్టీ మండల కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డి, ఎంపీటీసీ వద్దిబోయిన ప్రభావతమ్మ, సర్పంచ్ వద్దిబోయిన రమణమ్మ, నాయకులు షేక్ జిలానీ, ఉయ్యాల సుబ్బారావు, వద్దిబోయిన పెదచెంచురెడ్డి, చిన చెంచురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆరూరులో వైఎస్సార్ సీపీ ముమ్మర ప్రచారం


ఆరూరులో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

చిట్టమూరు (చిల్లకూరు) : వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు సన్నారెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు శుక్రవారం ఆరూరు గ్రామంలో ఇంటింటా ప్రచారం చేశారు. సన్నారెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హతే ప్రామాణికంగా పథకాలు అందజేసిన ఘనత సీఎం జగనన్నకు దక్కుతుందన్నారు. ఆ పథకాలు యథావిధిగా కొనసాగాలంటే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని ఆదరించి సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించుకోవాలన్నారు. అలాగే ఎమ్మెల్యేగా మేరిగ మురళీధర్, తిరుపతి ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని కోరారు. కామిరెడ్డి రమేష్‌రెడ్డి, దేవారెడ్డి సుధాకర్‌రెడ్డి, పెళ్లూరు సురేంద్రరెడ్డి, సుదర్శనరెడ్డి, గంగిశెట్టి మునెయ్య, పేట రాజేష్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకటక్రిష్ణయ్య, మనోహర్, పల్లం దాము, నారాయణ, సురేష్, గునయ్య, కోట గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నేడు ఇనుగుంట నుంచి ఎన్నికల ప్రచారం

ఓజిలి: మండలంలోని ఇనుగుంట గ్రామం నుంచి శనివారం ఉదయం ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల కన్వీనర్ పాదర్తి హరనాథ్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. రావిపాడు, ఆర్మేనిపాడు, గుర్రంకొండ, సగుటూరు, కర్రబల్లవోలు, నెమళ్లపూడి, పున్నేపల్లి, గ్రద్దగుంట గ్రామాల్లో రాత్రి వరకు ప్రచారంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య పాల్గొంటారని చెప్పారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

గ్రామీణాభివృద్ధి జగనన్నతోనే సాధ్యం

సూళ్లూరుపేట రూరల్ : గ్రామీణాభివృద్ధి సాధించాలంటే అది కేవలం వైఎస్సార్‌సీపీ వల్లే సాధ్యమని ఎంపీపీ అల్లూరు అనిల్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని దామానెల్లూరు, దేగావారికండ్రిగ, రామచంద్రగుంట గ్రామాల్లో శుక్రవారం వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. ఇంటింటికీ తిరిగి ఫ్యాను గుర్తుపై ఓట్లేసి ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య, ఎంపీ అభ్యర్థి గురుమూర్తిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెట్టి వేణు, లోక్కు రమణయ్య, లోక్కు చలపతి పాల్గొన్నారు.

నేడు రైతులతో సమావేశం

దొరవారిసత్రం : నేలపట్టు పక్షుల కేంద్రంలో శనివారం రైతులు పర్యావరణాన్ని కాపాడాలి అనే అంశంపై సూళ్లూరుపేట సబ్ డివిజన్ డీఎఫ్ఏ శామ్యూల్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించనున్నట్లు పక్షుల కేంద్రం ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ బాలయ్య తెలియజేశారు. ఈసమావేశానికి చుట్టు పక్కల ఉన్న రైతులు, అధికారులు హాజరుకావాలని ఆయన తెలిపారు.

నాగార్పమ్మకు ప్రత్యేక పూజలు



ఓజిలి: మండల కేంద్రంలోని గ్రామదేవత శ్రీనాగార్పమ్మ అమ్మవారికి గ్రామస్తులు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని పూలతో అలంకరించారు. భక్తులు పొంగళ్లు పెట్టి నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

కూలీలకు పెరిగిన వేతనం



ఉపాధి పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ

నాయుడుపేట: మండలంలో జాతీయ ఉపాధి పథకం కూలీలు పని దినాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ప్రేమరాజ్‌కుమార్ తెలిపారు. స్థానిక గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించిన ఆయన కూలీలతో మాట్లాడారు. పని దినానికి రూ.300 కూలీని అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని వివరించారు. మండలంలోని 19 గ్రామ పంచాయతీల్లో 4920 మందికి జాబ్‌కార్డులు ఉన్నాయని తెలిపారు. 34 పనులకు గాను 2009 మంది కూలీలు పని చేస్తున్నారన్నారు. ఏప్రిల్ 1 నుంచి రూ.300 వేతనం ఇస్తున్నట్లు వెల్లడించారు. కొలతల ప్రకారం పనులు చేయాలని ఉదయం 5.30 గంటల నుంచి 9.30 గంటల వరకు మాత్రమే పని చేయాలన్నారు. పని ప్రదేశం వద్ద మంచి నీరు, ఓఆర్ఎస్, అందుబాటులో ఉంచాలన్నారు. ఎంపీడీఓతో పాటు ఏపీవో షీలుబాణు తదితరులు ఉన్నారు.

డీవీ సత్రంలో టీడీపీ ప్రచారం



సమావేశంలో మాట్లాడుతున్న విజయశ్రీ

దొరవారిసత్రం : నెల్లూరుపల్లి, నేలపట్టు, మైలాంగం, కొత్తపల్లి, ముచ్చలగుంట, ఆనేపూడి గ్రామాల్లో టీడీపీ అభ్యర్థి నెలవల విజయశ్రీతో కలిసి టీడీపీ నాయకులు ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పరసారత్నం, పార్టీ అధ్యక్షులు శ్రీనివాసులనాయుడు, పలువురు నాయకులు మురళీకృష్ణారెడ్డి, ఉదయ్‌కుమార్, షబ్బీర్ పాల్గొన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో దుర్గామల్లేశ్వరి

నాయుడుపేట టౌన్ : మండల పరిధిలోని తిమ్మాజి కండ్రిగ గ్రామ సమీపంలో స్వర్ణముఖి నది ఒడ్డున ఉన్న దుర్గామల్లేశ్వరి దేవి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద అమ్మవారికి అభిషేకాలు చేశారు. ప్రత్యేక అలంకరణలు చేపట్టి భక్తుల పూజలు జరుపుకున్నారు. అదే విధంగా పట్టణంలోని వూహ్యాలక్ష్మీ సమేత కల్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం స్వామి వార్లకు అలంకారణలు చేపట్టి ప్రత్యేక పూజలను నిర్వహించారు.

పెళ్లకూరులో నిర్మించిన రైతు భరోసా కేంద్రం



పెళ్లకూరులో వరికోత యంత్రాన్ని రైతులకు పంపిణీ చేస్తున్న అధికారులు



ఓజిలిలో రైతులకు ఎరువులు అందజేస్తున్న ఏఓ విజయలక్ష్మి



అన్నదాతకు వెన్నుదన్నుగా ఆర్బీకే

వ్యవసాయం దండగ అన్న గత ప్రభుత్వ సారథుల మాటలకు భిన్నంగా, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వ్యవసాయాన్ని పండగలా మార్చింది. అందుకోసం రైతు భరోసా కేంద్రాల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. గత ప్రభుత్వం రైతులను ఏనాడూ పట్టించుకోలేదు. అసలు రైతులపై కక్షకట్టి వారికి నరకం చూపింది. అయితే ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి రైతాంగానికి పెద్దపీట వేసింది. రైతు భరోసా కేంద్రాలను గ్రామ స్థాయిలో నిర్మించి విత్తు నుంచి విక్రయం వరకూ అన్ని రకాల సేవలను రైతుల ముంగిటకే తీసుకొచ్చి వ్యవసాయాన్ని పండగ అని నిరూపించారు. రైతుల సంక్షేమానికి విశేష కృషి చేస్తున్నారు.

- రైతుల ముంగిటకే ప్రభుత్వ సేవలు
- వ్యవసాయాన్ని పండగ చేసిన ప్రభుత్వం
- గత ప్రభుత్వంలో కరువు కోరల్లో రైతులు
- నియోజకవర్గంలో రూ.15 కోట్లతో 69 ఆర్బీకేల నిర్మాణం







ఓజిలి మండలం ఆర్మేనిపాడులోని రైతు భరోసా కేంద్రం, చిలమానుచేనులో సేవలందిస్తున్న ఆర్బీకే, దొరవారిసత్రం మండలం నెలబల్లి రైతు భరోసా కేంద్రం

ఓజిలి: సూళ్లూరుపేట నియోజకవర్గంలో తడ, సూళ్లూరుపేట, దొరవారిసత్రం, ఓజిలి, నాయుడుపేట, పెళ్లకూరు మండలాల్లో 69 రైతు భరోసా కేంద్రాలను ప్రభుత్వం మంజూరు చేసింది. వీటిలో 40 భవనాలు పూర్తి చేయడంతోపాటుగా, మిగిలిన 29 కేంద్రాలు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయి. ఈ కేంద్రాలు కూడా పూర్తయితే రైతులకు వ్యవసాయానికి సంబంధించిన అన్ని సేవలు అధికారులు ఇక్కడ నుంచే అందిస్తారు. ఈ భవనాల నిర్మాణానికి రూ.15 కోట్ల నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది. ఓజిలి మండలంలో 26 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. మొత్తం 10 రైతు భరోసా కేంద్రాల ద్వారా 10,250 మంది రైతులకు సేవలు అందుతున్నాయి.

దండగ అంటూ నిర్లక్ష్యం చేసిన గత ప్రభుత్వం

గత ప్రభుత్వం రైతులను పట్టించుకోకుండా చిన్న చూపు చూస్తూ వారికి సంక్షేమ పథకాలను అమలు చేయలేదు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ సంక్షేమ పథకాలను అమలు చేసింది. వ్యవసాయ రంగంలో రైతులకు దుక్కుల నుంచి పంట నూర్పిళ్ల వరకు రైతు భరోసా కేంద్రాలు అండగా నిలుస్తున్నాయి. వ్యవసాయంలో రైతుల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు ఉపయోగపడుతాయి. ఈ కేంద్రాల ద్వారా మెరుగైన సేవలు అందుబాటులోకి తీసుకొచ్చి రైతులు ఏ భూమిలో ఏయే పంటలను సాగుచేయాలో తెలుపుతున్నారు. వ్యవసాయ పరిశోధన కేంద్రాల నుంచి నిపుణులు, శాస్త్రవేత్తలు అందుబాటులో ఉంటారు. ఈ కేంద్రాల ద్వారానే విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పరికరాలు, పురుగుమందులు అందజేస్తారు. రైతులకు సాగులో పెట్టుబడులు తగ్గి ఆదాయం పెరిగే ప్రకృతి వ్యవసాయాన్ని మరింతగా ముందుకు తీసుకెళ్లనున్నారు. రైతులకు వ్యవసాయ యంత్రాల పంపిణీ, పెట్టుబడి సమయంలో ఆర్థిక సాయం చేస్తూ రైతులను ప్రభుత్వం ఆదుకుంది.

సూళ్లూరుపేట నియోజకవర్గం
రైతు భరోసా కేంద్రాలు 69
పూర్తయినవి 40 భవనాలు.
వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నవి 29 భవనాలు
అంచనా మొత్తం రూ.15 కోట్లు
పనిచేసే ఉద్యోగుల సంఖ్య 63

ఆర్బీకేలతో ఉపయోగాలు



- రైతు భరోసా కేంద్రాల్లో ఆన్‌లైన్ సేవలు అందుబాటులో ఉన్నాయి.
- ఈ కేంద్రాలు ద్వారా విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు నుంచి పంట అమ్మకం వరకు సూచనలు, సలహాలు అందిస్తారు.
- పంటరుణాలు, బీమా, గిట్టుబాటు ధరలు కల్పించేలా పనిచేస్తాయి.
- రైతుభరోసా కేంద్రాలలో ఏర్పాటు చేసిన లైబ్రరీలలో వ్యవసాయ అనుబంధ రంగాలకు చెందిన వివిధ రకాల మేగజైన్లు, పుస్తకాలు అందుబాటులో ఉంటాయి.
- వైఎస్సార్ రైతు భరోసా అనే మాస పత్రిక కూడా రైతులకు సహాయకారిగా ఉండేందుకు ఈ ప్రభుత్వం ప్రారంభించింది. ఇందులో భాగంగా ఆర్బీకే చానల్‌లో కూడా రైతుల్లో సాగు నైపుణ్యాలు పెంపొందించేందుకు ఎంతో ఉపయోగపడుతాయి. దీనిలో ప్రసారమయ్యే కార్యక్రమాలు యూట్యూబ్ ద్వారా నేరుగా మొబైల్ ఫోన్‌లలో లైవ్ టెలికాస్ట్ అవుతాయి.
- రైతుభరోసా కేంద్రాలలోని కియోస్క్ యంత్రం ద్వారా రైతులు విత్తనాలు, ఎరువులు ఆర్డర్ చేసుకొన్న వారం రోజుల్లో ఇళ్ల వద్దకే డోర్ డెలివరీ చేస్తున్నారు.
- రైతులు ఆన్‌లైన్ సేవలు ద్వారా సమయం, ఖర్చు వృథా కాదు.

విస్తృతంగా సేవలు



గ్రామాల్లో ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలు ఎంతో ఉపయోగపడుతున్నాయి. గతంలో ఎరువులు, విత్తనాల కోసం వ్యవసాయశాఖ కార్యాలయం, పట్టణాలకు వెళ్లాల్సిన దుస్థితి ఉండేది. ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేదు. రైతు భరోసా కేంద్రం ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకుంటే ఎరువులు, విత్తనాలు లభిస్తున్నాయి. – కే వెంకటేశ్వర్లు, ఆర్మేనిపాడు

ఆర్బీకేల ద్వారా వ్యవసాయానికి పెద్దపీట



మట్టి నమూనాలు, భూసార పరీక్షలు చేస్తూ వ్యవసాయానికి రైతు భరోసా కేంద్రాలు చేయూతనిస్తున్నాయి. గత టీడీపీ ప్రభుత్వంలో విత్తనాలు, ఎరువులు కావాలంటే మండల కేంద్రానికి 20 కిలోమీటర్లు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. ప్రస్తుతం పక్కనే ఉన్న ఆర్బీకే నుంచి సులువుగా ఎరువులు, విత్తనాలు తీసుకుంటున్నాం. – పీ వెంకటసుబ్బారెడ్డి, మనమాల, ఓజిలి

కేంద్రాల ద్వారా సూచనలు



రైతుల ముగిటకే ఆర్బీకేలను ఈ ప్రభుత్వం తీసుకొచ్చింది. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం వచ్చే ప్రకృతి వ్యవసాయం సలహాలను తెలుపుతున్నారు. ప్రస్తుతం ఈ ప్రభుత్వం ఒక్కో రైతు భరోసా కేంద్రాన్ని ఏర్పాటుచేసి, రైతులకు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టారు. ఆర్బీకేల ద్వారా అనేక సేవలు అందుతున్నాయి. – ఆర్ సురేష్, ఇనుగుంట

రైతుపక్షపాతి



రైతుల సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం అహర్నిశలు పనిచేస్తుంది. ప్రభుత్వం రైతులకు అత్యధిక ప్రాధాన్యమిస్తోంది. ఎన్నికల హామీని నెరవేర్చుతూ రైతులకు అన్నిరకాలుగా అండగా నిలుస్తోంది. రైతులకు పెట్టుబడి సాయం, వరి మద్దతు ధర, రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతుల ముంగిటకే తీసుకొచ్చింది. – కే రామ్మూర్తిరాజు, చిలమానుచేను



పెళ్లకూరులో రైతులకు ఎరువులు పంపిణీ చేస్తున్న ఏఓ ప్రవీణ



ఆర్మేనిపాడు రైతు భరోసా కేంద్రంలో రైతులకు సూచనలు చేస్తున్న ఉద్యానవన శాఖాధికారి శారద



కారికాడులో ఆధునిక వ్యవసాయ పరికరాలను రైతులకు అందిస్తున్న అధికారులు



నాయుడుపేట మండలం కలిపేడులో నిర్మించిన రైతు భరోసా కేంద్రం వద్ద ఎరువులు, విత్తనాలు అందుకుంటున్న రైతులు

పేదల బాగుకోసం వైఎస్సార్‌సీపీని గెలిపిద్దాం

సూళ్లూరుపేట రూరల్ : పేదల ప్రజలకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన అందించారని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య పేర్కొన్నారు. సూళ్లూరుపేట మండలంలోని దామానెల్లూరు, దేగా వారి కండ్రిగలో శుక్రవారం సాయంత్రం ఆయన ముమ్మరంగా ప్రచారం చేశారు. రాష్ట్రంలో విద్యా విప్లవం తీసుకొచ్చిన వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ప్రజలందరూ ఆదరించాలని కోరారు. ప్రతి ఇంటి సంక్షేమ పథకాలు పంపించినందుకు వైఎస్సార్‌సీపీని గెలిపించిన రుణం తీర్చుకోవాలని కోరారు. పేద ప్రజలు బాగుపడాలంటే మళ్లీ జగనన్నే రావాలని సూచించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, వైఎస్సార్ సీపీని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ అల్లూ రు అనిల్‌కుమార్‌రెడ్డి, జెట్టి వేణు, అల్లూరు రమేష్‌రెడ్డి, బాబురెడ్డి, లోక్కు చలపతి పాల్గొన్నారు.

జగనన్నతోనే రాష్ట్రం సుభిక్షం

నాయుడుపేటటౌన్: జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ సీఎం చేసుకుంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ఎంపీపీ ధనలక్ష్మీ, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యాదర్శి ఒట్టురు కిషోర్ యాదవ్ పేర్కొన్నారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు శుక్రవారం విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టారు. ఎంపీపీతోపాటు ఆయా గ్రామాల నాయకులు మండల పరిధిలోని చిలమత్తూరు పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో ప్రచారం చేశారు. పేదల సంక్షేమం కోసం పాటుపడుతున్న వైఎస్సార్‌సీపీకి మద్దతుగా నిలిచి ఫ్యాను గుర్తుకు ఓటేయాలని కోరారు. ప్రజలకు గతంలో మాదిరిగా మోసం చేసేందుకు చంద్రబాబు బూటకపు హామీలు ఇస్తున్నారని, అయితే ఇప్పుడు ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. చంద్రబాబు వస్తే రాష్ట్ర ప్రజలు కరువు కటాకాలతో అల్లాడిపోవాల్సి వస్తుందని ఆ పరిస్థితులు రాకుండా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీనే గెలిపించుకుందామని ప్రజలే ముందుకు వచ్చి చెబుతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చిలమాత్తురు సర్పంచ్ కరుణాకర్ రెడ్డి, రాణెమ్మ, సురేష్, వెంకటేశ్వర్లు, అనిల్, సచివాలయ పరిధిలోని కన్వీనర్లు, గృహ సారథులు, పోలింగ్ బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటు వేయాలి

ఓజిలి: ఈ ప్రభుత్వం చేసిన అభివృద్ధి చూసి ఓట్లు వేయాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పాదర్తి హరనాథ్‌రెడ్డి అన్నారు. మండలంలోని మనవాలి కిలివేటి సంజీవయ్యకు మద్దతుగా శుక్రవారం ఇంటింటికి తిరుగుతూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. భట్లకనుపూరు, దొడ్లమిట్ట ఎంపీపీ అరుణారెడ్డి, గ్రద్దగుంట పంచాయతీల్లో బల్లి సుధాకర్ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో పీసీఎస్ అధ్యక్షులు రాజారామిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఖాదర్‌బాషా, మహిళ అధ్యక్షురాలు ప్రవీణా, నాయకులు వేణురెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రాజారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ఉచ్చూరు హరనాథ్‌రెడ్డి, పొండయ్య, చెంచుకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



బస్సులో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య




నాయుడుపేట అగ్రహారపేటలో ప్రచారం చేస్తున్న సౌజన్య, దివిజ, చైర్ పర్సన్ దీపిక ప్రచారం

ఫ్యాను గుర్తుకు ఓటేయండి

నాయుడుపేటటౌన్: ఫ్యాను గుర్తుపై ఓటేసి, వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి కిలివేటి సంజీవయ్యను గెలిపించాలంటూ ఆయన కుమార్తెలు కిలివేటి సౌజన్య, దివిజ విస్తృతంగా ప్రచారం చేశారు. నాయుడుపేట పట్టణ పరిధిలో స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, ఆ పార్టీ నాయకులు జయరామయ్యల సారథ్యంలో శుక్రవారం సాయంత్రం కిలివేటి సంజీవయ్య కుమార్తెలు ఎల్ఏ సాగరం అగ్రహారపేటలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ఈ పథకాలు కొనసాగాలంటే జగనన్నే మళ్లీ సీఎం కావాలని తెలిపారు. ఆ ప్రాంతాల్లో ఉన్న టీడీపీ నాయకుల ఇళ్లకు సైతం వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించడం ప్రత్యేకతను సంతరించుకుంది. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు బైనా మల్లికార్జున రెడ్డి, అన్నమేటి చంద్రారెడ్డి, మెస్ భాస్కర్ రెడ్డి, పేట చాంద్రారెడ్డి, దార రవి, పాలేటి నాగార్జున, నల్లారి ప్రకాశం, మైనారిటీ నాయకులు షేక్ రహమతుల్లా, షేక్ షబ్బీర్, మారబత్తిన లక్ష్మీ నారాయణ, హరిరెడ్డి, పీ రాహుల్,ఆర్ శేఖర్, కౌన్సిలర్లు రాయపు సరితా, షేక్ జరీనా అగ్రహారపేట యువత పాల్గొన్నారు.



గ్రామాల్లో ముమ్మరంగా ప్రచారం చేస్తున్న ఎంపీపీ ధనలక్ష్మీ, కిషోర్ యాదవ్ తదితర నాయకులు



అగ్రహారపేటలో కిలివేటి కుమార్తెలు, చైర్ పర్సన్ దీపికకు స్వాగతం పలుకుతున్న స్థానికులు



మనవాలిలో ప్రచారం చేస్తున్న కన్వీనర్ పాదర్తి హరనాథ్‌రెడ్డి

జగనన్న మళ్లీ వస్తేనే సంక్షేమ పథకాలు



మేలనాలత్తూరులో కరపత్రాలు అందించి ప్రచారం చేస్తున్న దువ్వూరు, నాయకులు

దొరవారిసత్రం: ఈ ఎన్నికల్లో జగనన్నకు ఓటు వేస్తేనే అందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి, సూళ్లూరుపేట చెంగాళ్లమ్మ ట్రస్ట్ బోర్డు చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి తెలిపారు. స్థానిక మండల కన్వీనర్ ఈశ్వరవాక శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం సింగనాలత్తూరు, మేలనాలత్తూరు, చవటకండ్రిగ, కట్టువాపల్లి, ఆనేగొట్టం, కరటామడి, పులతోట గ్రామాల్లో మండల నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారం చేపట్టారు. నాయకులు అందరూ ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందిచండంతో పాటు జగనన్న పాలనలో చేసి అభివృద్ధి, అందుతున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. స్థానిక ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యను మూడోసారి కూడా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రంలోని పేద, బడుగుబలహీన వర్గాల కోసం పలు సంక్షేమ కార్యక్రమాలు తీసుకువచ్చారు. రైతుల శ్రేయస్సు కోసం ఆర్బీకేల ఏర్పాటు, సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి ప్రజలకు అన్నిరకాల సేవలు అందుబాటులోకి తీసుకువచ్చిన ఘనత మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దుక్కుతుందన్నారు. గతంలో జన్మభూమి కమిటీలు చేసిన అరాచకాలను గుర్తుతెచ్చుకోండి.. జగనన్న పాలనా విధానాన్ని చూడండి.. తేడా గమనించి అందరూ ఫ్యాను గుర్తుకు ఓటేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రమేష్, నాయకులు బాబునాయుడు, రాజగోపాల్, రామచంద్రారెడ్డి, మణి, చెంగయ్య, ప్రసాద్‌నాయుడు, రమణారెడ్డి, సురేష్‌రెడ్డి, గోపిరెడ్డి, మునస్వామినాయుడు, మధురెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, రాహుల్ రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, సురేష్, మాళ పాల్గొన్నారు.



సింగనాలత్తూరులో ప్రచారం చేస్తున్న నాయకులు, కార్యకర్తలు

ఘనంగా కుంభాభిషేక పూజలు



ఆలయంలో ప్రతిష్ట దేవుని ప్రతిమలకు పూజలను నిర్వహించిన గ్రామ పెద్దలు



ఆలయ కుంభాభిషేక పూజల్లో పాల్గొన్న నాయకులు

నాయుడుపేటటౌన్ : మండల పరిధిలోని మడఫలం గ్రామంలో నూతనంగా నిర్మించిన పోలేశమ్మ ఆలయ కుంభాభిషేక పూజలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రెండు రోజులపాటు ప్రత్యేక హోమ పూజలు అభిషేకాలను శాస్త్రోక్తంగా పూర్తి చేశారు. ఆలయం వద్ద అన్నదానం చేశారు. ఈ పూజలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవా రెడ్డి విజయులు రెడ్డి, సన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ తంబి రెడ్డి జనార్దన్ రెడ్డి, సురేష్ రెడ్డి, నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మదన్ రెడ్డి పాల్గొన్నారు.